ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 02-09-2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారీ వర్షాలు, వరదల్లో మృతి చెందిన ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల వరకు, పాడి పశువు నష్టానికి 50 వేల రూపాయల వరకు నష్ట పరిహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

2. వరద పరిస్థితిని అంచనా వేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో పర్యటిస్తున్నారు.

3. ప్రతిపక్ష పార్టీలు సామాజిక మాధ్యమాల ద్వారా తమ ప్రభుత్వంపై అర్థంపర్థం లేని విమర్శలకు పాల్పడుతున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

4. మహబూబాబాద్ జిల్లాలోని ఇంటికన్నె - కేసముద్రం స్టేషన్ల మధ్య ప్రధాన ట్రాక్ పునరుద్ధరణ కార్యక్రమాన్ని దక్షిణ మధ్య రైల్వే చేపట్టింది. భారీ వర్షాల కారణంగా గత రెండు రోజుల్లో దాదాపు 177 రైళ్లు రద్దు అయ్యాయి.

**RAINS CM:**

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ భారీ వర్షాల వల్ల లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, పెద్ద ఎత్తున ఆస్తులు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి స్వయంగా రాష్ట్రానికి వచ్చి తీవ్ర వరద నష్టాన్ని పరిశీలించాలని కోరారు. కాగా, ఈ ఉదయం హైదరాబాద్,

జూబ్లీహిల్స్ లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ వర్షాలు, వరదలపై సమీక్ష నిర్వహించారు.  ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్ తో పాటు భారీ వర్షాలు, వరదలు సంభవిస్తున్న జిల్లాల్లో తక్షణమే సహాయ రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించకపోతే జిల్లా కలెక్టర్లు, అధికారులు సిబ్బందిని డిస్మిస్ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి 24 గంటలు వరద పరిస్థితిని గమనించాలని అన్నారు. చెరువులు, కుంటలు, లోతట్టు ప్రాంతాలు, తదితర వరద ముంపు ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తు ప్రతి 3 గంటలకు వాతావరణ హెచ్చరికలు జారీ చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల్లో మృతి చెందిన వారికి 5 లక్షల రూపాయల చొప్పున, పాడి పశువు నష్టపోయిన వారికి ఒక్కొక్క పశువుకు 50 వేల రూపాయల వరకు, గొర్రెలు, మేకలు నష్టానికి ఒక్కొక్క జీవికి 5 వేల రూపాయల వరకు నష్ట పరిహారాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇప్పటి వరకు 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రాధమిక అంచనాలు తెలుపుతున్నాయి. రాష్ట్ర 8వ యువ పోలీస్ అధికారుల్లో మూడింట ఒక వంతు మందికి జాతీయి విపత్తు నిర్వహణ దళం తరహాలో శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు.

**PN**

**CM VISIT:**

వరద పరిస్థితిని అంచనా వేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి   ఈరోజు ఖమ్మం, సూర్యాపేరు జిల్లాల్లో పర్యటించారు. సూర్యాపేటలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి వరద పరిస్థితిని సమీక్షించారు. పంట నష్టం, ఆస్తి నష్టం వివరాలతో అధికార యంత్రాంగం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి తిలకించారు. అనంతరం జిల్లాలో పంటలు   , ఆస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన వెంట ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క   ఉన్నారు. దెబ్బతిన్న పాలేరు

ఎడమ కాలువను సందర్శించి అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ఇటీవలి భారీ వర్షాలు, వరదల ప్రభావాన్ని మరింత గా అంచనా వేయడానికి ముఖ్యమంత్రి రేపు వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈరోజు రాత్రి ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి బస చేస్తారు.

**PTC, KMM, SRYT**

**ఉత్తమ్:**

సూర్యాపేట జిల్లాలో తెగిన కాలువలు, నీటిపారుదల ట్యాంకుల మరమ్మతులను వారం రోజుల్లో పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రకటించారు. అధికారులతో కలిసి నడిగూడెం మండలం కాగిత రామచంద్రాపురంలో నాగార్జున సాగర్ ఎడమ కాల్వ వద్ద ఈరోజు తెగిన గట్టును ఆయన పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనేక చెరువులు, కాలువల గట్లు తెగిపోవడంతో 300 ఎకరాల్లో పంట నీట మునిగిందని మంత్రి తెలిపారు.

**PTC/SRYT**

**KMM PONGULETI:**

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ఖమ్మంలోని వరద ప్రభావిత పరివాహక ప్రాంతాలను దేవాదాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు పరిశీలించారు. ఖమ్మంలోని పెద్దతండా , సాయికృష్ణనగర్, నాయుడుపేట, జలగంగ నగర్‌తో సహా ముంపు ప్రాంతాలను శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ప్రాణనష్టం జరగకుండా , బాధితులకు అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటుందని ఆయన బాధితులకు హామీ ఇచ్చారు.

**PTC/KMM**

**BHATTI:**

ప్రతిపక్ష పార్టీలు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజా ప్రభుత్వంపై అర్థంపర్థం లేని విమర్శలకు పాల్పడుతున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తాము చేసిన తప్పులను పట్టుకుని ప్రజలు తమను నిలదీస్తారనే భయంతో ప్రతిపక్షాలు ప్రజలను కలవడానికి భయపడుతున్నాయని ఆరోపించారు. ఈరోజు ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా ఉండడంతో పాటు రాష్ట్రంలో భారీ ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుందన్నారు. అంతకుముందు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి భట్టి విక్రమార్క పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. భారీ వర్షాలు , వరదల కారణంగా నిర్వాసితులైన వారందరికీ ప్రభుత్వం నిత్యావసర సరుకులను సరఫరా చేస్తోందని అన్నారు. విద్యుత్ పునరుద్ధరణకు ఆ శాఖ సిబ్బంది తక్షణ చర్యలు చేపట్టారని ఉప ముఖ్యమంత్రి కొనియాడారు.

**PTC, KMM**

**నిర్మల్**

**<u>నిర్మల్</u>**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. కడెం ప్రాజెక్టు 18 గేట్లు ఎత్తి దిగువకు 2 లక్షల 30 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టు ద్వారా 12 వేల క్యూసెక్కులు , స్వర్ణ ప్రాజెక్టు ద్వారా 80 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు . శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 48 గేట్లు ఎత్తి 1లక్ష 50 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

**PTC/NRML**

**BHADRADRI KOTHAGUDEM**

రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జలాశయాలకు వరద నీరు పోటెత్తింది. కిన్నెరసాని , తాలిపేరు ప్రాజెక్టులకు వరద ఎక్కువ కావడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. తాలిపేరు ప్రాజెక్టుకు మొత్తం 25 గేట్లకు గాను 13 గేట్లు పూర్తిగా, 12 గేట్లు రెండు అడుగుల మేర ఎత్తి దాదాపు 40 వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే పాల్వంచ మండలంలోని కిన్నెరసాని ప్రాజెక్టుకు చెందిన 12 గేట్లు ఎత్తి లక్ష క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి కూడా ఈ ప్రాజెక్టుల్లోకి ప్రవాహం పెరుగుతుండటంతో అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.

పిటిసి, కొత్తగూడెం

**SCR:**

తెలంగాణలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు రైల్వే లైన్ కొన్ని చోట్ల కొట్టుకుపోవడంతో మహబూబాబాద్ జిల్లాలోని ఇంటికన్నె - కేసముద్రం స్టేషన్ల మధ్య ప్రధాన ట్రాక్ పునరుద్ధరణ కార్యక్రమాన్ని దక్షిణ మధ్య రైల్వే ప్రారంభించింది. విజయవాడ-కాజీపేట మార్గంలో పలు రైళ్లు రద్దు అయ్యాయి. మరికొన్ని రైళ్లు ప్రత్యామ్నాయ మార్గాల్లో నడుస్తున్నాయి. సాధారణ రైలు సేవలను పునరుద్ధరించేందుకు రైల్వే అధికారులు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే రైలు మార్గాల పునరుద్ధరణ పనులు ప్రారంభమయ్యాయి. సుమారు 300 మంది కార్మికులు 24 గంటలూ శ్రమి స్తూ ముమ్మరంగా మరమ్మతులు చేస్తున్నారు.

డెస్క్

**NADDA:**

తెలంగాణలో తీవ్ర భారీ వర్షాలు, వరదల పరిస్థితిపై కేంద్ర మంత్రి , బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి , రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డితో

ఈరోజు ఫోన్ లో నడ్డా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రాణనష్టం , పంట నష్టం, ఆస్తుల విధ్వంసంపై ఆందోళన వ్యక్తం చేశారు. సహాయ రక్షణ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సన్నిహితంగా సహకరించాలని కిషన్ రెడ్డిని నడ్డా కోరారు. పునరావాస ప్రయత్నాల్లో చురుగ్గా పాల్గొనేందుకు బీజేపీ కార్యకర్తలను సమీకరించాలని కిషన్ రెడ్డికి బిజెపి అధ్యక్షుడు సూచించారు.

**DESK**

**WEATHER:**

రానున్న 24 గంటల్లో తెలంగాణలోని నిర్మల్ , నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని అనేక జిల్లాల్లోని మారుమూల ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఈరోజు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో కామారెడ్డి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. నిర్మల్ , మెదక్ జిల్లాల్లో కూడా చాలా భారీ వర్షపాతం నమోదైంది , ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో గణనీయమైన వర్షపాతం నమోదైంది.

**PN**

**పొలాల అమావాస్య**

రైతులకు ముఖ్యమైన పొలాల అమావాస్య పండగ వేడుకల ను ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. రైతుల పొలం పనులు పూర్తయిన నేపథ్యంలో ఎడ్లను ప్రత్యేకంగా అలంకరించి ఆలయాల వద్దకు తీసుకువెళ్తారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాల తో వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.

పిటిసి, ఆసిఫాబాద్

**RAINS-CM:** Chief Minister Revanth Reddy has appealed to Prime Minister Narendra Modi to declare the recent heavy rains and flooding in the state a national calamity, citing significant loss of life, widespread crop damage across lakhs of acres, and extensive property destruction. Chief Minister urged him to personally visit Telangana to assess the severe impact of the flooding. In response to the heavy rains, Chief Minister Revanth Reddy also held a review meeting with senior officials at the Police Command Control Centre in Jubilee Hills today morning, an official statement said. During the meeting, officials from the Meteorological Department were consulted on the causes of the unusually heavy rains and the weather forecast for the coming days. The Chief Minister emphasized the need for immediate action in the most affected districts, including Adilabad, Nizamabad, and Nirmal, where heavy rains are expected to continue. He ordered the dismissal of district collectors, officers, and staff of all departments who fails to performs their duties effectively. He ordered the establishment of control rooms in District Collectorates, with continuous 24-hour monitoring. Additionally, the Chief Minister directed officials to monitor ponds, culverts, low-level causeways, and other vulnerable areas closely, and to issue weather bulletins every three hours. The Chief Minister announced compensation packages upto 5 lakh rupees for each family of those who lost their lives, upto 50,000 rupees for dairy cattle and upto 5,000 rupees for goats and sheep. The government preliminary estimates indicated damage to approximately 5 lakh acres of crop. Chief Minister also proposed training one-third of the state's 8 battalions of young police officers in NDRF-style disaster response. The Chief Minister ordered young police be given training as per the NDRF cirucullum . PN 24

**NADDA:** Union Minister and National BJP President JP Nadda today expressed deep concern over the severe flooding and heavy rainfall situation in Telangana. In a detailed telephonic conversation with Union Minister and State BJP President Kishan Reddy, Nadda shared his worries about the loss of lives, damage to crops, and destruction of properties across the State. Nadda urged Kishan Reddy to collaborate closely with State government officials in the ongoing rescue operations. He also advised Kishan Reddy to mobilize BJP workers to actively participate in rehabilitation efforts. DESK 8

**WEATHER:** The Meteorological Centre predicted very heavy to extremely heavy rainfall at isolated locations in Nirmal, Nizamabad, Vikarabad, Sangareddy, Medak, and Kamareddy districts of Telangana over the next 24 hours. In its daily weather report today the Meteorological Centre also warned that thunderstorms accompanied by lightning and gusty winds, are likely to occur in isolated areas across several districts of the state over the next four days. During the past 24 hours, isolated areas in Kamareddy district experienced extremely heavy rainfall. Very heavy rainfall was also recorded in parts of Nirmal and Medak districts, while isolated places in North Telangana districts received significant rainfall. PN

**CM VISIT**: Chief Minister Revanth Reddy toured Khammam and Suryapet districts to assess the flood situation. In Suryapet, along with Minister Uttam kumar Reddy, and Komatireddy Venkat Reddy reviewed the flood situation. The Chief Minister went around the Photo exhibition put up by the authority detailing the crop damage and property loss. He later enquired about crop and property loss in district with officials. Later he visited Khammam district where he was received by Deputy Chief Minister Bhatti Vikramarka. He visited damaged Palleru left canal and also reviewed the situation there. Chief Minister to will visit Warangal district to further evaluate the impact of the recent heavy rains and floods. Chief Minister will stay tonight in Khammam district. PTC/KMM/SRYT 10

**BHATTI:** Deputy Chief Minister Bhatti Vikramarka Mallu today reprimanded the Opposition parties for indulging in senseless criticism against the people's government through social media channels. The Opposition parties were scared to meet people as they fear people will confront them for their wrongdoings and consequences. Addressing a media conference at Khammam today, he appreciated high alertness of the State government and ensured no heavy loss of life in the State. Earlier Bhatti along with Agriculture Minister Tummala Nageswara Rao participated in a programme to mark the death anniversary of late Chief Minister Y S Rajasekhara Reddy at the District Congress Party Office and paid rich tributes to him. He commended the exemplary work being put by the electricity department staff, Bhatti said that government was supplying essential commodities immediately to all those displaced due to floods caused by heavy rains.PTC/KMM13

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 2nd SEPT, 2024**

**SDP: HR**

**PAGE NO: 03**

**SCR:** South Central Railway (SCR) has launched a major track restoration operation between Intikanne and Kesamudram stations in Mahabubabad district after sections of the railway line were washed away by heavy rains since last two days. As a result, several trains were cancelled or diverted, particularly on the Vijayawada-Kazipet route. Over the past two days, around 177 trains have been cancelled, nine have been partially cancelled, and 103 trains have been diverted via alternate routes to avoid delays in the affected section. The disruption caused significant inconvenience to passengers' onboard halted trains. Railway officials are making all possible efforts to restore normal rail services. Restoration work has already begun. Approximately 300 workers have been working around the clock to expedite the repairs. DESK 11

**NIRMAL;** In Nirmal district irrigation projects received copious inflows following heavy rain in upstream areas, with a downpour continuing to lash the district for the second day today. The water level in Kaddam project touched 691.450 feet as against capacity of 7.603 tmc. Other projects, too, received bountiful inflows. Farmers expressed happiness over the downpours. PTC/NRML

**KMM PONGULETI:** Revenue Minister Ponguleti Srinivas Reddy inspected Khammam's flood-affected catchment areas today following heavy rains across the state. During the visit, victims shared their plight with the minister. Reddy inspected inundated areas in Khammam, including Pedda Tanda, Sai Krishna Nagar, Nayudupeta, and Jalaganga Nagar. He assured victims that the government would take necessary precautions to prevent loss of life and minimize inconvenience to the affected residents. PTC/KMM 7

**UTTAM:** Irrigation Minister for Irrigation, N Uttam Kumar Reddy announced that repairs to the breached canals and irrigation tanks in Suryapet district would be completed within a week. Accompanied by officials, he inspected the breach at the Nagarjuna Sagar left canal in Kagita Ramachandrapuram, Nadigudem mandal today. Minister Reddy stated that the recent heavy rains had caused several irrigation tanks and canals to breach, resulting in the submergence of crops across 300 acres. PTC/SRYT 7

-



**GANESH:** Bhagyanagar Ganesh Utsav Samithi (BGUS) said the immersion of Ganesh idols would be carried out at 50 baby ponds and 20 major lakes and tanks at Saroornagar, IDL Kukatpally, Safilguda and Sunnamcharuvu under GHMC limits in addition to Tank Bund. Samithi president G Raghava Reddy today said

centralized procession of the idols would be organized on September 17, he said, At the 13 RTA offices in the city and its suburbs, the vehicles required to move idols for immersion will be provided with the specific request for approval from BGUS to pandal organizers he added. Meanwhile, City Commissioner of Police Sreenivasa Reddy here on Monday interacted with all Sub-Inspectors of Police of Hyderabad at Telangana Command and Control Centre (TGCCC) for the peaceful conduct of the ensuing Ganesh festival and Milad-Un-Nabi celebrations and listed out their duties and responsibilities. PN 12

**HEADLINES**

1. Chief Minister announces compensation packages upto 5 lakh rupees for each family of those who lost their lives, upto 50,000 rupees for dairy cattle and upto 5,000 rupees for goats and sheep.
2. Chief Minister Revanth Reddy tours Khammam and Suryapet districts to assess the flood situation.
3. Deputy Chief Minister Bhatti Vikramarka Mallu reprimands Opposition parties for criticising people's government through social media channels.
4. South Central Railway (SCR) launches a major track restoration operation between Intikanne and Kesamudram stations in Mahabubabad district. The disruption of track due to rains leads to cancelation of 177 trains.

**ORDER**

RAINS CM – CM VISIT – KMM PONGULETI – UTTAM -

**BREAK**

BHATTI – NIRMAL — SCR – WEATHER – GANESH – OTHER ITEMS IF ANY….